చెప్పి "ఇది రామారావుగారి ఇల్లేనాండీ" అన్నాడు

"రామారావుని కూడా నేనే రండి" అంటూ అహ్వానించారు నాన్న

నా వైపు చూస్తూ "మీ పెద్దబ్బాయేనండీ?" అన్నాడు ఆయన

ఏదో పెళ్ళి సంబంధం లాగా వున్నదే అనుకుంటూ "నమస్కారమండీ అన్నాను

ఆయనా నమస్కారమంటూ కూర్చుని "నా పేరు రామావధాన్లు బాబూ గుంటూర్లో గుమాస్తాగా పని చేస్తున్నాను ఏదో మీ పెద్దబ్బాయి పెళ్ళి చేద్దామనుకుంటున్నారని విని నాకు తెలిసిన సంబంధం మీకు నచ్చుతుందేమో నని వచ్చాను బాబూ" అన్నాడు ఆయన నాన్న అంతా ... ంకా చెప్పు అన్నట్టు చూశారు ... పేపరులో తల దూర్చి ఆయన చెప్పేది శ్రద్ధగా వినడం మొదలు పెట్టాను.

"నేను పని చేస్తున్న మా హెడ్ గుమాస్తా కృష్ణమూర్తి మూడో కూతురి సంగతి పిల్లకు 17 ఏళ్ళుంటాయి పేరు అపర్ణ పిల్ల చక్కగా దేవీ విగ్రహంలా వుంటుంది ఎస్ ఎస్ ఎల్ సి బాగా మంచి మార్కులతో పాసయినా ఆడపిల్లకు ఇంకా చదువెందు కని ఆపించారు బాబూ ఆ కృష్ణమూర్తి చిన్నప్పటినుంచీ నా ఫ్రెండు"

మా నాన్న "ఎంత కట్నం ఇస్తా రేమిటీ?" అన్నారు

"పెద్ద కట్నం ఇవ్వలేరు బాబూ! పెద్ద ఆడపిల్లల పెళ్ళిళ్ళకే చాలా డబ్బు ఖర్చు అయ్యింది బాబూ! ఇంకా ఒక పాత చిన్న పెంకుటిల్లు తప్ప వేరే ఏమీ లేదు అయినా మీరు కాదు కూడదంటే ఏ వెయ్యో ఇవ్వగలడు బాబూ!" అన్నాడు ఆయన

నాన్న చప్పరిస్తూ "ఎంత లేదన్నా నాలుగు వేలు కట్నం లేకపోతే ఎలాగండీ" అన్నారు

ఆయన ఏమంటాడో అని చూస్తున్న నాకు "ముందు పిల్లని చూడండి బాబూ తర్వాత కట్నం సంగతి మాట్లాడ్దాం" అన్న ఆయన మాటలు వినిపించాయి

సరే అన్నారు నాన్న పెళ్ళి చూపులకు వెళ్ళటానికి నిశ్చయమయింది "సరే వెళ్ళి వస్తాను బాబూ రేపు స్టేషనుకి గుంటూరులో నేనూ, కృష్ణమూర్తి వస్తాం" అంటూ ఆయన లేచారు

... క్రికెట్ మాచ్‌కని వెళ్ళాను ఎల్లుండికి ...

నేనూ అమ్మా నాన్నా గుంటూరు వెళ్ళాం స్టేషన్‌కి రామావధాన్లు గారూ, కృష్ణమూర్తిగారూ వచ్చారు సరే అంతా కలిసి వాళ్ళింటికి చేరాం ముందుగది చిన్నదైనా ఫర్వాలేదు నీట్‌గానే వుంది. అందరం కూర్చున్నాం. కాఫీ తెచ్చి ... అమ్మాయిని తెచ్చి ...

